ఎపిఎస్ పిడిసిఎల్లో ఆన్‌లైన్ విధానంలో ఇంటర్నల్ ఆడిట్

- ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ వి.ఎన్. బాబు -

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్ పిడిసిఎల్) పరిధిలో ఈ యేడాది మే నుంచి ఆన్ లైన్ ఇంటర్నల్ ఆడిట్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు పేర్కొన్నారు. తిరుపతిలోని ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో శనివారం సంస్థ పరిధిలోని అకౌంట్స్ విభాగపు అధికారులు, ఇంటర్నల్ ఆడిటర్స్, ఆడిట్ అసిస్టెంట్లతో ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.ఎన్. బాబు మాట్లాడుతూ సంస్థ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు ఆదేశాలకు అనుగుణంగా సంస్థ పరిధిలో ఆన్ లైన్ ఇంటర్నల్ ఆడిట్ విధానాన్ని ఏప్రిల్ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. సంస్థ ఐటి విభాగం రూపొందించిన అప్లికేషన్ ద్వారా సంస్థ పరిధిలోని ప్రతి సర్కిల్లో రెండు ఇఆర్ ఓలు (ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీస్), రెండు ఎక్స్పెండిచర్ యూనిట్లను ఆన్ లైన్ విధానంతో అనుసం ధానం చేస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా లోటుపాట్లను అధిగమించి మే 1 నుంచి పూర్తి స్థాయిలో గోలైవ్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఆడిటింగ్ ను పారదర్శకంగా నిర్వహిం చడం ద్వారా విద్యుత్ రెవిన్యూ నష్టాలను తగ్గించడానికి అవకాశం వుంటుందని, ఆడిట్ విధా నాన్ని ఆటోమేషన్ చేయడం ద్వారా ఆడిటింగ్ ప్రాసెస్ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎసిపిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు పద్మ, రవి, సురేంద్రరావు, పే ఆఫీసర్ గాయత్రీ భాయి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీకాంత్, అకౌంట్స్ ఆఫీసర్లు ప్రసన్నాంజనేయులు, నరేంద్ర, శ్రీధర్, బాలాజీ, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ శివకుమార్, సంస్థ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి ఇంటర్నల్ ఆడిటర్లు అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు ప్రచారాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే

చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించిన రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చంద్రబాబు నాయుడు పై అధికారం కోసం ఉత్తర భారత దేశంలో నరబలి ఇచ్చి పూజలు చేశారని ఒక అబద్ధపు ప్రచారాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల పై టిడిపి రాష్ట్ర కార్యదర్శి, తంబళ్లపల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డి వారి గురువారెడ్డి తీవ్రంగా ఖండించారు. రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై అధికారం కోసం ఉత్తర భారత దేశంలో నరబలి ఇచ్చి పూజలు చేశారని ఒక అబద్ధపు ప్రచారాన్ని తీసుకురా వడానికి ప్రయత్నిస్తున్నారని, ఆ శాసనసభ్యుడు వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. గతంలో మీ జగన్మోహన్ రెడ్డి అధికారం కోసం స్వరూపానందగిరి స్వామి ద్వారా నదీ స్థానాలు చేసి ప్రత్యేక పూజలు చేసి మతమార్పిడి చేసుకునింది వాస్తవం కాదా అని మధుసూదన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన భక్తితో శ్రద్ధతో కొలిచేటటువంటి చంద్రబాబునాయుడు ఎప్పుడు ఇట్లాంటి పనికిమాలిన పనులు మీలాగా మతమార్పిడి పనులు, కులాల మధ్య చిచ్చుపెట్టే పనులు చేయరని తెలిపారు. మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి తిరుమల పవిత్రతను భంగం కలిగే విధంగా గుడిలోకి వెళ్ళింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ పద్ధతులను మార్చుకొని ఇట్లాంటి గ్లోబల్ ప్రచారాన్ని చంద్రబాబు నాయుడు ప్రచారాన్ని విడనాడి ఈ నరబలి అనే దాని అబద్ధపు ప్రచారంలో తప్పులు గ్రహించి చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం నందు ఎమ్మెల్యే ఆసరా కార్యక్రమాన్ని తలుపులు బిగించుకుని గేట్లకు తాళాలు వేసి మహిళల్ని బంధించి ఆ యొక్క కార్యక్రమాన్ని పూర్తి చేశారని ప్రజలంతా చర్చించుకుంటున్నారని అన్నారు. కాబట్టి ప్రజలంతా మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కర్రు కాల్చి మీకు మీ ముఖ్యమంత్రి కి వాతాలు పెట్టినా మీకు బుద్ధి రాకపోవడం ప్రజలకు దురదృ ష్టకరం. మీకు రేపు రాబోవు రోజుల్లో చంద్రబాబు నాయుడు ఎలాంటి పూజలు చేయాల్సిన అవసరం లేదని, ప్రజలే క్షుద్ర పూజలు, నరబలులు మీ యొక్క విధానాల్ని ప్రజాస్వామ్య యుతంగా ఓట్ల రూపంలో వేసి మిమ్మల్ని ఇంటికి పంపించే రోజులు అత్యంత దగ్గరలో ఉన్నాయని శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, అలాగే జగన్మోహన్ రెడ్డిని సింగిల్ డిజిట్ తో తాడేపల్లి ప్యాలస్ లోనే తాళం వేసే రోజు అత్యంత దగ్గరలో ఉందని హెచ్చరించారు.

సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలన పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం

చెవిరెడ్డి కుటుంబానికి చంద్రగిరి ప్రజల మద్దతు

- తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : సీఎం జగనన్న ఏమి చెబితే అది శిరసా వహించడం మా కుటుంబ నేపథ్యం.. తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా వుంది.. ఇంత చిన్న వయసులో ఎమ్మెల్యే సీటు కేటాయిస్తారని నేను ఊహించలేదని చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తిరుచానూరులో మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ.. ఆయన సేవా గుణాన్ని పుణికిపుచ్చుకుని, సీఎం జగనన్న ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. 30 ఏళ్లగా వైఎస్ కుటుంబంతో మాకు సన్నిహిత సంబంధాలు వున్నాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మొత్తం పాదయాత్ర చేస్తున్నాను.. ఇప్పటి వరకు తిరుపతి రూరల్ పరిధిలో 60 రోజులు పాటు పాదయాత్ర చేపట్టానని తెలిపారు. ప్రజలతో మమేకమయ్యాను. సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలన పట్ల ప్రజలు సానుకూల దృక్పథాన్ని, ఆప్యాయతను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల, తమ కుటుంబం పట్ల చంద్రగిరి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందన్నారు. పార్టీలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎమ్మెల్యే చెవిరెడ్డి నేతృత్వంలో సజావుగా అందుతున్నట్లు వెల్లడించారు. సీఎం జగనన్న అందిస్తున్న పథకాల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు ఏంటో కళ్ళారా చూశాను. ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రజలు వైసీపీ వైపు వుంటే పెత్తందారులు టిడీపీ వైపు వున్నారన్నారు. జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్తాడు అని నేను అనుకోవడం లేదు.. ముందస్తు ఎన్నికల గురించి మాట్లాడే స్థాయి నాది కాదని స్పష్టం చేశారు. ఏ నియోజకవర్గంలో లేని విధంగా చంద్రగిరి లో రూ.430 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. చక్కటి పరిపాలన అందించేందుకు అవకాశం కల్పిస్తారని ప్రగాఢ విశ్వాసాన్ని తెలియజేశారు. సీఎం జగనన్న రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంతో పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెళుతున్నప్పటికీ, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.నాపై ఉంచిన అతి పెద్ద బాధ్యతలను అంకిత భవంతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

"పది" విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి: పది పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు తిరుపతి రూరల్ ఎంపీపీ, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ తల్లిదండ్రులతో పాటు చదువుతున్న పాఠశాలకు, మండలానికి, నియోజకవర్గానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శనివారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులను పరీక్ష కిట్లను మోహిత్ రెడ్డి పంపిణీ చేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఈ నెల 3వ తేదీ నుంచి పది పబ్లిక్ పరీక్షలు రాయనున్న క్రమంలో విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు ప్యాడ్, జామెంటరీ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్సిల్, రెండు పెన్నులు, రబ్బరు, మెండర్ తో కూడిన కిట్టును వితరణగా అందజేశారు. దాదాపు వంద పాఠశాలలో 2,500 మంది విద్యార్థులను పరీక్ష కిట్లు అందజేశారు. సాధారణంగా పబ్లిక్ పరీక్షలంటే ఒత్తిడి తో కూడుకున్నదని.. ఒత్తిడికి గురికాకుండా ఉండాలని మోహిత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు ప్రయత్నలోపం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. అప్పుడే ఫలితం దక్కుతుందని తెలియజేశారు. విద్యార్థులను విద్యా పరంగా మరి ంత ప్రోత్సహించేందుకు పబ్లిక్ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, మండల స్థాయిలో ట్యాప్ లను అందజేయనున్నట్లు ఇప్పటికే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్య పట్ల నిర్లక్ష్యం చేయరాదని విద్యార్థులకు హితవు పలికారు. జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ శేఖర్ పది పరీక్ష సామాగ్రిని అందించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహి స్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తనయుడు ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైస్ ఎంపీపీ యశోద, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకుడు బొందు సుబ్రమణ్యం రెడ్డి, ఇతర పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐజేయు ఉద్యమించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాధ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: దేశంలో పత్రిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు, జర్నలిజం విలువలు పెంపొం దించుకునేందుకు ఏపీయూడబ్ల్యూజే, ఐజేయు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి కోరారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ప్రసాద్ ఎంపికైన సందర్భంగా శనివారం తిరుపతి సిపిఐ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు ఇటీవల కాలంలో పేరుగాయని అన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురిస్తే ఈ డి, సి బి ఐ వంటి సమస్యలను ఉసిగొలిపి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. జర్నలిస్టులతో పాటు పత్రిక యాజమాన్యాలను సైతం ప్రభుత్వాలు వేధింపులకు గురిచేస్తున్నాయని చెప్పారు. జర్నలిస్టుల అందాల్సిన ప్రాథమిక హక్కులు సైతం హరించి వేస్తున్నారని పేర్కొన్నారు. నేడు నెలకొన్న పరిస్థితులలో జర్నలిస్టులు వృత్తిని కత్తి మీద సాము లాగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని దీనిని ఎదుర్కొనేం దుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాజీలేని పోరాటం సాగించాలని సూచించారు. విద్యార్థి ఉద్యమాల నుండి పనిచేసిన ప్రసాద్ కి జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించడంపై ప్రత్యేక అభినంద నలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ నేడు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ముకుమ్మడిగా ఎదుర్కోవాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుకు గుర్తింపు కార్డు లు, హెల్త్ కార్డులు లాంటివి మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. జర్నలిస్టు చేసే ప్రతి పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్లు వైఖరి మార్చుకోవాలి

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - గూడూరు : కార్మికుల పట్ల మున్సిపల్ కమిషనర్‌లు అసభ్యకర వైఖరిని మార్చుకోవాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన కార్మికులతో కలిసి ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్‌ను కలిశారు. కార్మిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, మున్సిపాలిటీల్లో, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు, ఇవ్వలేదని, వెంటనే చెల్లించాలని వీటితోపాటు సూళ్లూరుపేటలో, కార్మికులకు పనిముట్లు లేవని, అలాగే సెలవులు ఈ.పీ.ఎఫ్, ఈఎస్ఐ సమస్యలు వీటన్నింటినీ సకాలంలో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 60 ఏళ్ళు దాటి రిటైర్డ్ అయిన వాళ్లకి, ఇటీవల కాలంలో చనిపోయిన వారి కుటుంబాలను బిడ్డలకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలన్నారు. 2005 నుండి పిఎఫ్, ఈఎస్ఐకు సంబంధించిన లెక్కలు మున్సిపాలిటీలో లేవని, 2019లో జూన్, జూలై, హెల్త్ అలవెన్సులు ఇప్పటివరకు చెల్లించలేదని, ఇప్పటికి 7 మంది కార్మికులకు సంబంధించి పది నెలలు జీతాలు పెండింగ్ లోనే ఉన్నాయని, గూడూరు మున్సిపాలిటి కమిషనర్, పదిమంది కార్మికుల పేర్లు ఆప్కాస్ లో ఎక్కించకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ మున్సిపాలిటీల్లో ఉన్న కమిషనర్లు కార్మికుల పట్ల చులకన భావంతో వ్యవహరించడం, అట్లాగే అనేక సమస్యల సరికాదన్నారు. దీనికి స్పందించిన ఆర్డీఓ, గూడూరు మున్సిపల్ కమిషనర్, సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారన్నారు. సమస్యలు సానుకూలంగా పరిష్కరించని పక్షంలో 14 రోజుల తర్వాత అన్ని మున్సిపాలిటీల్లో కార్మికులు కలిసి సమ్మెలోకి వెళతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి బి. గోపీనాథ్, అధ్యక్షులు జి. రాజగోపాల్, గూడూరు సి.పి.ఎం. సెంటర్ శాఖా కార్యదర్శి జోగి శివకుమార్, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి.రమణయ్య, కె.వి.పి.ఎస్. నాయకులు అడపాల ప్రసాద్, యస్. సురేష్, పి.పి. మురళి రాగయ్య, ప్రసాద్, మని, సాయి, పెంచల ప్రసాద్, సంపూర్ణమ్మ, శుభరత్నమ్మ, సుబ్బమ్మ, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరాతో అక్క చెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధి : బియ్యపు

విశాలాంధ్ర - రేణిగుంట : వైయస్సార్ ఆసరాతో అక్క చెల్లెమ్మలు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ ఆసరా వారోత్సవాలలో భాగంగా శనివారం రేణిగుంట మండలం ఆర్. మల్లవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పేడు మరియు రేణిగుంట మండలాలకు సంబంధించి ఆసరా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ అనునిత్యం శ్రమిస్తున్న జగనన్న ను ఆశీర్వదించడానికి ఇక్కడికి విచ్చేసిన మహిళలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నాను. మన నియోజకవర్గంలో దాదాపు 50,276 మంది అక్క చెల్లెమ్మలకు సుమారు రూ. 51.40 కోట్లు ఈరోజు మీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని తెలిపారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడానికి జగనన్న అడుగులు వేస్తున్నారని, మీకోసం అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ, వై.ఎస్.ఆర్ చేయూత మొదలైన పథకాలు ప్రవేశపెట్టారన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పసుపు కుంకుమ పేరుతో, డ్వాక్రా రుణాలు మాఫీ అని మీ అందరికీ గ్రాఫిక్స్ సినిమా చూపించారన్నారు. జగనన్న ఒక విజన్ ఉన్న నాయకుడు, రాబోయే 20 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్నీ విధాలా అభివృది పథంలో నడిపించే సరైన నాయకుడు వచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీలు సంధ్యారాణి, తిరుమలయ్య, వైస్ ఎంపీపీలు సుజాత, జనార్దన్ రెడ్డి, శ్రీను యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్, రమణయ్య యాదవ్, దయాకర్ రెడ్డి, గంగయ్య, బత్తి శెట్టి, ముని కృష్ణారెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, కృష్ణ, శేషారెడ్డి, మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్, ఎం శ్రీనివాసులు రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు బొజ్జల బృందమ్మ పరామర్శ

విశాలాంధ్ర-తొట్టంబేడు: దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. తొట్టంబేడు మండలం చోడవరం పంచాయతీలో ఇటీవల రామకృష్ణయ్య భార్య, బీసీ విభాగం మహిళా అధ్యక్షురాలు రుక్మిణి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బొజ్జల బృందమ్మ వారి ఇంటికి వెళ్లి రామకృష్ణయ్య, కుమార్తెలు జ్యోత్స్న, బిందును పరామర్శించారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా చియ్యవరం పంచాయతీ చేమూరు గ్రామానికి చెందిన బీసీ సెల్ నాయకులు చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, మల్లీశ్వరి, రేణుకమ్మ, చంద్రారెడ్డి, తాతయ్య,ముని రాజా యాదవ్, సుబ్రహ్మణ్యం, జనార్దన్ రెడ్డి, గురునాథం, వెంకటయ్య, సాలి రాజా, తొన్నాటి సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రయ్య, రమణయ్య, పెంచలయ్య, గాలి మణి, మెరిమి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలోని గాంధీనగర్ లో ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధికి నూతన కమిటిని ఏర్పాటు చేశామని క్రిస్టియన్ సమాధుల తోటలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు. చేస్తున్నామని కమిటీ అధ్యక్షులు పాస్టర్ డేనియల్ రవికుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో శనివారం పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు సమాధుల తోట అభివృద్ధికి నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డేనియల్ రవికుమార్ మాట్లాడుతూ గాంధీనగర్ వద్ద ఉన్న సమాధుల తోటలో మౌలిక వసతులు ఏర్పాటుకు నూతన కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రహరి గోడ టాయిలెట్ బ్లాక్ నిర్మాణం చేవడుతున్నామని వెల్లడించారు పట్టణంలోని క్రైస్తవ సోదరులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ లాజరస్, సెక్రటరీ ప్రభుదాస్ ,రవికుమార్, అబ్రహం, కుమార్, ప్రభాకర్, పాస్టర్లు పాల్గొన్నారు.

నలుగురు ఎమ్మెల్యేల పై వెంకటగిరిలో వైసీపీ శ్రేణులు ఆగ్రహం

విశాలాంధ్ర - తిరుపతి: వైసిపి పార్టీకి ద్రోహం చేశారని నలుగురు ఎమ్మెల్యేల చిత్రపటాలను కైవల్యానది సెంటర్ వరకు శివయాత్ర జరిపి వినూత్నంగా కైవల్యానది మురుగునీటిలో చిత్రపటాలను నిమజ్జనం జరిపారు వైసీపీ నాయకుడు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న నిరసన. నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బొమ్మతో గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపికి అనుకూలంగా ఓటు వేయడం దారుణమని ఈ ద్రోహులను పార్టీ నుంచి సస్పెండ్ చేసి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు వైసీపీ శ్రేణులు నిర్వహించాయని తెలిపారుబ్రిడ్జ్ సెంటర్లోని కైవల్యానదిపై ఎమ్మెల్యేలు ఆనం, కోటంరెడ్డి, మేకపాటి, శ్రీదేవి కటౌట్లకు నెల్లజెండాలు కట్టి.. కైవల్యానదిలోకి తోసి నిమజ్జనం చేసిన వైసిపి శ్రేణులు.పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే లకు పుట్టగతులు ఉండవని హెచ్చరించిన కలిమిలి.

మానవసేవయే మాధవసేవ

: ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : కరకంబాడి రోడ్ లో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాన్ని దత్తత గ్రామాలైనటువంటి వెంకటాపురం, అన్నాసంపల్లి నందు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ వేడుకలలో ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూ గ్రామాలకు అవసరమైనటువంటి మొక్కలను ,ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీ యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు కళాశాల విద్యార్థులు ఎల్లవేళలా ముందుంటారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ ఏడు రోజులు ప్రత్యేక శిబిరంలో భాగంగా మొక్కలు నాటడం, శ్రమదానం, కరోనా పై అవగాహన కార్యక్రమం ,ఆటల పోటీలు మొదలైన వాటిని నిర్వహించి ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి చివరి రోజున బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ టి. చంద్రయ్య, డాక్టర్ సి చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి చంద్రశేఖర రావు, అధ్యాపకులు అంజన్ కుమార్ రెడ్డి ,సుధాకర్, విభాగాధిపతులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో మళ్లీ వైసీపీ జెండా ఎగరడం ఖాయం

- సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: రాబోయే ఎన్నికల్లోనూ మళ్లీ సత్యవేడులో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తేల్చి చెప్పారు.శనివారం స్థానిక బేరి శెట్టి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి మండల, గ్రామ సచివాలయ కన్వీనర్ల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నేతలు చంద్రశేఖర్ రెడ్డి,సోమశేఖర్,హరిచంద్ర రెడ్డి,అపరంజి రాజు విద్యానాథరెడ్డి భాస్కర్ నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఎన్ని సర్వేలు చేసిన మళ్లీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికార పీఠం ఎక్కడాన్ని ఎవరు ఆపలేరు అన్నారు.ఇందుకు అనుగుణంగా నాయకులు సమిష్టిగా పని చేయాలన్నారు.జగనన్న కోసం ఎన్నికలవేళ ఒక్కరోజు పని చేస్తే ఐదేళ్లపాటు జగనన్న అందరికీ సేవ చేస్తారని ఆయన భరోసా ఇచ్చారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత విస్తృత స్థాయిలో ప్రజల మధ్యలోకి తీసుకెళ్లడానికి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నా రు.ఇందులో భాగంగానే సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్లును,సంక్షేమ పథకాల కరపత్రాలను అందించాలన్నారు.ఏప్రిల్ 7 నుంచి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఇకపై పార్టీ జెండాను మోయాల్సిన బాధ్యత కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. అయితే ప్రజాక్షేత్రంలో ప్రజానాయకుడుగా రాణించాలంటే ప్రజాబలం తప్పనిసరి అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ నాలుగేళ్లలో దోచుకోవడం దాచుకోవడం తెలియదన్నారు. నియోజవర్గంలో ఎక్కడా కూడా గంజాయి,రేషన్ బియ్యం అక్రమ రవాణా,గ్రావెల్ తరలింపు,గుట్కాఅమ్మకాలు ఉండకూడదు అన్నారు .ఇప్పటికే దీనిపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను కోరడం జరిగిందన్నారు.ఇటువంటి వాటికి తావిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశాలు ఉందన్నారు. అలాగే స్థానిక అవసరాలకు ఒక ట్రాక్టర్ గ్రావెల్ను తనిఖీ కేంద్రాల్లో సిబ్బంది అడ్డుకుంటున్నారే తప్ప తమిళనాడుకు తరలిస్తున్న గ్రావెల్ ట్రిప్పర్లను వదిలేస్తున్నట్టు ఆయన ఆరోపించారు. స్థానిక అవసరాల కోసం గ్రావెల్ను తరలిస్తే వాటిని ఆడుకుంటున్న అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులే నిలదీయాలని సూచించారు.నియోజవర్గంలో ఇకమీదట చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిగితే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జగనన్న గొడుగు కిందే పని చేయాలని,పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి అందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత,కుమార్తె హెలెన్ ఏ ఊరు ఎక్కడి వారిని ఆయన ప్రశ్నించారు. నిజంగా తెలుగుదేశం పార్టీ ఉనికిని కాపాడుకోవాలంటే ఎందుకు ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థులను బలపరిచే గెలిపించుకోలేకపోయిందో వారికే తెలియాలి అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు చిన్న దొరై, మాధవి రెడ్డి, లాల్ బాబు, పాల పద్మనాభం, సుబ్రహ్మణ్య,,పాలమంగళం సాయి, చిన్న, మోహన్ మురళి, తిలక్,నందగోపాల్ పలువురు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు: శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థులలోని ప్రతిభను మెరుగుపరిచేందుకు అబాకస్ స్టోరీ నార్తన్ పోటీలు నిర్వహించినట్లు గూడూరు శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో అబాకస్ స్టోరీ నార్తన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. ప్రిన్సిపాల్ శ్రినివాసులు మాట్లాడుతూ శ్రీచైతన్య గూడూరు జోన్ పరిధిలోని నాలుగు పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించామన్నారు. చదివిన పాఠాలను పిల్లలు గుర్తుంచుకొని వారి మేధాశక్తిని పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సీమ, నాగేంద్ర, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణలో నేషనల్ ప్రీమియర్ లీగ్ పోటీలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోగల నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ప్రీమియర్ లీగ్ పోటీలకు క్రీడాకారులను ఆహ్వానిస్తూ శనివారం పోస్టర్లను ఆవిష్కరి ంచారు. నారాయణ ప్రీమియర్ లీగ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2023 (నేషనల్ ప్రీమియర్ లీగ్) పోస్టర్ విడుదల చేయడానికి నారాయణ కళాశాలల మేనేజింగ్ సెక్రటరీ వై.వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వినయ్ కుమార్ చేతుల మీదుగా క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నేషనల్ ప్రీమియర్ లీగ్ క్రీడాపోటీలలో ఇంటర్, పాలిటెక్నిక్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పాల్గొనడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాలురకు క్రికెట్, వాలీబాల్ మరియు బాలికలకు త్రోబాల్, ఖో ఖో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడా పోటీలు ఏప్రిల్ 5వ తేదీ నుండి నుండి ప్రారంభమవుతాయి అన్నారు.ఈ పోటీలకు ఏజిల్లా వారైనా పాల్గొనవచ్చుఅని కళాశాల ప్రిన్సిపాల్ డా.వి రవి ప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ వి ఎస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కె.విశ్వక్ సేన రెడ్డి,విభాగాల అధిపతిలు మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు.

వాకాడు మండల బీజేపీ పరిశీలకులుగా గాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గాలి ప్రకాష్ నాయుడును వాకాడు మండల ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ ఆ పార్టీ అధినాయకులు శనివారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా గాలి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ బీజేపీలో గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమూ వీర్రాజు, తిరుపతి జిల్లా అధ్యక్షులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డిల సహకారంతో వాకాడు మండల ఎన్నికల పరిశీలకులుగా ఎంపికవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ నాయకులను సమన్వయం చేసుకుని బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. గాలి ప్రకాష్ నాయుడు ఎంపికపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, స్నేహితులు సామాజిక మాధ్యమాలలో అభినందనలు తెలుపుతున్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

పారా లీగల్ వాలంటీర్లు వారదులుగా పని చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర –చిత్తూరు : పారా లీగల్ వలంటీర్లు సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవ వ్యవస్థకు మధ్య వారిదిగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు న్యాయ సేవ సదన్ భవనం నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కరుణ్ కుమార్ తో కలిసి పారా లీగల్ వలంటర్ల కు చట్టాల పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటర్లు సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవ సంస్థకు మధ్య అంతర్యాన్ని తగ్గించడానికి మధ్యవర్తులుగా వ్యవహరించి, న్యాయం పొందడంలో ఉన్న అడ్డంకులను తొలగించాలన్నారు. పారా లీగల్ వలంటర్ మంచి దృప్రదం,మంచి నడవడిక కలిగి వారికి న్యాయ వ్యవస్థ కు సంబంధించిన చట్టాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందుతున్నాయాని,న్యాయ సేవలు ఎలా పొందాలన్న వివరాలను గ్రామీణ ప్రజలకు అవగాహన కలిగించాలని పారా లీగల్ వలంటర్ల కు చూచించారు. మన సర్వీసులు గురించి ప్రజలకు తెలిసివుండాలన్నారు.న్యాయ వ్యవస్థ యొక్క పనిలో సూక్ష్మ నైపుణ్యం తోపాటు అవగాహన పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వుల మేరకు పారా లీగల్ వలంటర్ల కు చట్టాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. లా విద్యార్థులు, జర్నలిస్టులు,సమాజ సేవ చేసే వారిని బాగస్వాలు చేయడం జరిగిందన్నారు. పారా వలంటర్ల ద్వారా గ్రామగ్రామాలకు న్యాయ సేవ కరదీపికను తీసుకెళ్లడానికి సుప్రీంకోర్టు వారి సూచనలు మేరకు పంచాయతీ వార్డు సెక్రటరీలు భాగస్వామి చేయడం జరిగిందని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లు గ్రామస్థాయిలో న్యాయ సేవలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. గ్రామస్థాయిలో న్యాయ సేవలు, చట్టాలు ఉల్లంఘన సంబం ధించి సమస్యలను మండల, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి తీసుకురా వాలన్నారు. గౌరవ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన లలిత్ గారు పారా లీగల్ వాలంటరీ వ్యవస్థను, స్వచ్ఛందంగా లీగల్ సర్వీస్ చేసే పారా లీగల్ వాలంటరీ మీద న్యాయవ్యవస్థ నమ్మకం పెట్టుకుందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారా లీగల్ వాలంటీర్లు న్యాయ న్యాయ సేవలు ప్రజలకు అందించాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణకుమార్ ప్రిన్సిపుల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ. శ్రీనివాస్ మూర్తి న్యాయవ్యవస్థ లో ఉన్న చట్టాలపై పారా లీగల్ వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్. శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ. శ్రీనివాస్ మూర్తి, స్పెషల్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ కె. రవి, న్యాయవాదులు, లా విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట : ఈ నెల మూడో తేది నుండి పరీక్షలకు హాజరౌతున్న పదో తరగతి విద్యా ర్థిని విద్యార్థులకు పలమనేరు ఎమ్మెల్యే ఎస్. వెంకటేగౌడ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంత మండలం వి. కోటలోని సుమారు26 ప్రభుత్వ,9 ప్రయివేటు ఉన్నత పాఠశాలల నుండి పరీక్షలకు హాజరు కానున్న సుమారు 1154 మంది విద్యార్థినీ విద్యార్థులకు శాసన సభ్యులు వెంకటేగౌడ ఎమ్మెల్యే కాక ముందు నుండి విద్యార్థుల కు అందిస్తున్న ప్రోత్సాహం లో భాగంగా శనివారం స్థానిక ఎంపీపి యువ రాజ్, వైస్ ఎంపీపీ డా, తమీం ఖాన్‌ల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ప్యాడు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యకు ఇస్తున్న ప్రాముఖ్యత ను వివరించారు. అమ్మవడి, గోరుముద్ధ, యూనిఫాం, పుస్తకాలు, కాలిబూట్లు, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్య లాంటి ఉన్నత విద్య ఎన్నో అవ కాశాలు మనకు అందిస్తున్నారని ప్రతి విద్యార్థి వాటిని అంది పుచ్చుకొని అభివృద్ధి లోకి రావాల న్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్లు దవనం భక్తవత్సలం, గోపిరెడ్డి, వి. కోట మేజర్ పంచా యతీ ఉపసర్పంచ్ అక్మల్‌బాష,వైకాపారాష్ట్రకార్యదర్శి పి.ఎస్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పదికి సర్వం సిద్ధం...

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మూడో తేదీ సోమవారం నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని సుమారు 26 ప్రభుత్వ, 9 ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 1154 రెగ్యులర్ విద్యార్థిని, విద్యార్థులతో పాటు 72 మంది నాన్ రెగ్యులర్ విద్యార్థులు కలపి మొత్తం 1226 మంది పరీక్షలు రాస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా వీరి కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూడు పరీక్షా కేంద్రాలు అలాగే కుంభార్లపల్లి, గోనుమాకులపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో పరీక్షా కేంద్రం తో పాటు ఒక ప్రైవేటు ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల తో కలపి ఆరు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసి విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామన్నారు.

అమ్మవారి సేవలో మాజీ చైర్మన్లు

విశాలాంధ్ర - చౌడేపల్లి : శక్తి క్షేత్రమైన బోయ కొండ గంగమ్మ సేవలో శనివారం ఎస్కే రమణా రెడ్డి సతీమణి రతీదేవి అమ్మవారిని దర్శిం చుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ లో దర్శనమిచ్చారు. బోయకొండలో చైర్మన్గా రమణారెడ్డి రెండు సంవత్సరాలు రతీ దీవి రెండు సంవత్సరాలు కమిటీ నడిపించి అభివృద్ధికి తోడ్పడ్డారు ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చౌడేపల్లిలోని మృత్యుంజయ స్వామి ఆలయం మరియు వేణుగోపాల స్వామి ఆలయం దర్శించుకున్నారు.

బిజెపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గల్లో ఉంది

విశాలాంధ్ర - కార్వేటినగరం : బిజెపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. కార్వేటి నగరంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామికమణి ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై సాధింపు చర్య తగదన్నారు. రానున్న 20 24 లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దామోదరం తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు

పేదల సంక్షేమం జగన్మోహన్ రెడ్డి తోనే

విశాలాంధ్ర - వి. కోట : పేద ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ముదండొడ్డి సర్పంచ్ దామోదర్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి లు అన్నారు. శనివారం ముదరండొడ్డి పంచాయతీ పరిధిలోని నడిపేపల్లి గ్రామంలో వైఎస్సార్ కాలనీని ప్రారంభించారు. పంచాయతీలోని ఎగువ నడిపే పల్లి, దిగువ నడిపేపల్లి, ఎస్సీ కాని, బి. సి కాలనీల్లో సొంతిళ్లు లేని సుమారు అరవై అయిదు మంది లబ్ధిదారులకు జగనన్న గృహాలను మంజూరు చేయగా వాటిలో నలభై అయిదు గృహాలు వంద శాతం పూర్తవ్వడంతో సర్పంచ్ దామోదర్ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, స్థానిక ఎంపిటిసిలు ఫజీలా, రామరత్నమ్మ లతో కలసి గృహప్రవేశాలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీదేవి ప్రభాకర్, వార్డు సభ్యులు షమీఉల్లా, పార్టీ పంచాయతీ కన్వీనర్ రాధాకృష్ణ, నాయకులు హరీష్ రెడ్డి, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో వెలిసిన సీతారాముల ఆలయంలో శనివారం నాడు సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఆలయంలో సీతారాముల మూర్తులను ప్రత్యేక అలంకరణలతో అలంకరించారు ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో వివిధ పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్ది దీప దూప నైవేద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం జరిపించారు ఈ కళ్యాణోత్సవంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం కి చెందిన భాగవతధారిని ఎన్ రాధిక గారిచే హరికథ కచ్చేరిని నిర్వహించారు తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తుల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు :-పులిచెర్ల మండలం జాండ్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేక అలంకరించి అర్చనలు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు .ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు రుద్రాభిషేకం నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

భార్యను హత్య చేసిన భర్త

విశాలాంధ్ర -చిత్తూరు: భార్యను అతి దారుణంగా కత్తితో నరికి బర్తే హత్య చేసిన ఘటన శనివారం ఉదయం చిత్తూరు నగరంలో చోటు చేసుకుంది. చిత్తూరు డిఎస్పి శ్రీనివాస్ మూర్తి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లి విద్యా నగర్ లో భార్యాభర్తలైన హేమలత 45, ఢిల్లీ బాబు 50 లు గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, పెద్ద కుమారుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తుం డగా మరో ఇద్దరూ కవల పిల్లలు ఇంటర్ చదువుతున్నారు. ఢిల్లీ బాబు ఎస్ఆర్ పురం మండలంలో ప్రభుత్వ టీచరుగా విధులు నిర్వహిస్తుండగా, హేమలత చిత్తూరు నగరంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో టీచర్ గా పనిచేస్తుంది. అయితే గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్థాపాలు ఉండడంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కూడా భార్యాభర్తల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి. శనివారం ఉదయం ఇంట్లో ఉన్న ఇద్దరు పిల్లలు నిద్రిస్తున్న గదికి ఢిల్లీ బాబు గడి వేసి, స్నానం చేసి ఇంట్లోకి వచ్చిన తన భార్య అయిన హేమలతను దారుణంగా కత్తితో నరికి హత్య చేసి అనంతరం పరారయ్యాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని చిత్తూరు ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం శనివారం సాయంత్రం వారి బంధువులకు అప్పచెప్పారు. పరారీ లో ఉన్న ఢిల్లీ బాబు కోసం గాలిస్తున్నట్టు డిఎస్పి తెలిపారు.

జిల్లాలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

- చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు నాని

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు టిడిపి నేతలతో టచ్ లో ఉన్నట్లు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు నాని సంచలన వ్యాఖ్యలు చేశారు చేశారు. శనివారం ఆయన చిత్తూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా లో ఇద్దరు వైసిపి ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారు. త్వరలో మా అదినేత తో మాట్లాడి మా నిర్ణయం చెబుతామని వారికి చెప్పినట్లు వివరించారు. వైసిపి పార్టీ లో సమన్యాయం జరగ లేదని క్రింది స్థాయి నాయకులు ఇప్పటికే మమ్మల్ని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. అనంతపురం లో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పై వైసీపీ రాళ్ల దాడిని జిల్లా తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఎంబిబిఎస్‌లో మెరిసిన రైతు బిడ్డ

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ గుడిపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం టి. చంద్రశేఖర్ రెడ్డి, టి. కరుణ(ఉపాధ్యాయురాలు) దంపతుల కుమారుడు టి. రుశ్వీర్ రెడ్డి విద్యార్థి మెడిసిన్ ఎంబిబిఎస్ లో ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించారు. 2017 సంవత్సరం లో 136 స్టేట్ ర్యాంక్ సాధించి చిత్తూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ఇప్పుడు ఎంబిబిఎస్ ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించి, 31వ తేదీ శుక్రవారం ఎస్ వి మెడికల్ కాలేజ్ తిరుపతి లో కాన్విగేషన్ డాక్టర్ పట్టాను జి.ఎం.హెచ్వో. డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చదువు నేర్పిన గురువులు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తం చేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువును అభ్యసించి గొప్ప డాక్టర్ అయి ప్రజలందరికీ సేవ చేస్తూ, మంచి పేరు తేవాలని కొనియాడారు.

బిఆర్‌డి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర - కుప్పం : హఠాత్తుగా ఓ మహిళా రోగికి పొట్ట పెరగడం మొదలైంది. గర్భం కాదని తెలుసు. ఎందుకిలా జరుగు తోందో అనే ఆందోళనతో ఆస్పత్రుల చుట్టూ తిరిగింది. కడుపులో ఏదో చిన్న గడ్డ ఉందని చెప్పారు. ఆపరేషన్ చేసుకోవాలని చెప్పినా భయపడి చేసుకో లేదు. పెరిగి పెరిగి కడుపు బానలా మారిపోయింది. మోయలేనంత బరువు తో బరీ కడుపుతో నడవడం కూడా సాధ్యం కాలేదు. దీంతో రామ కుప్పం మండలం కు చెందిన రోగి లక్ష్మమ్మ(56) బి ఆర్ డి మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆస్పత్రికి వైద్యులను సంప్రదించింది. ఆమెను పరీక్షించిన వైద్యులు నివ్వెరపోయారు. ఆ మహిళ కడుపులో ఉన్నది భారీ సైజు గడ్డ అని తేలింది. ఈ నెల 30న ఆస్పత్రికి వచ్చిన ఆమెకు అన్ని పరీక్షలూ నిర్వహించిన అనంతరం శుక్రవారం క్లిష్టమైన ఆపరేషన్ ను వైద్యులు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శస్త్ర చికిత్స జరిగింది. గంట వ్యవధిలోనే ఆమె కడుపులోని 10 కిలోల కణితి ని తొలగించి బయటకు తీశారు. శస్త్ర చికిత్స అనంతరం ఆమె పూర్తిగా ఆరోగ్యంగా ఉందని డాక్టర్ బి.ఆర్ సురేష్‌బాబు తెలిపారు.

సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర యువ నాయకులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కోనేరు వద్ద వెలిసిన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శుక్రవారం రోజు రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు వ్యాపారవేత్త బి రామచంద్ర యాదవ్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించి స్వామివారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశీర్వదించడం జరిగింది.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగు పదో తరగతి పరీక్షలకు పట్టణ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ పరిధిలో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 1566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందని 80 మంది ఇన్విజిటర్లు ను నియమించడం జరిగిందన్నారు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా ఆరోగ్యశాఖ అధికారుల ద్వారా వైద్య సేవలు పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచామన్నారు ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు ఉదయం 9:30 నుండి 12:45 వరకు పరీక్ష జరుగుతుందని తెలియజేశారు .విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా వారికి కేటాయించిన మూడు గంటలసేపు ప్రశాంతంగా పరీక్ష రాయాలని కోరారు.

పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లు లో ఉన్న మున్సిపల్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షలు రాయడానికి కావాల్సిన స్టేషనరీ రూరల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధినేత జాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో వాటిని శనివారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసుకునే విధంగా స్టేషనరీ అందించినందుకు రూరల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేసిన ఎప్పటికప్పుడు స్వాగతిస్తామని తెలియజేశారు విద్యార్థులు కూడా దాతల సహకారం మరవకుండా పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ వారు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగంచేసుకొండి

విశాలాంధ్ర - రామకుప్పం: మండల కేంద్రంలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్టీఆర్ జయంతి వేడుకల లో భాగంగా మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి లు పేర్కొన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతోత్సవాల పురస్కరించుకుని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మరియు కుప్పం పి.ఇ.ఎస్ ఆసుపత్రి వారి సంయుక్త ఆద్యర్యం లొ అనుభవలైన వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది చే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ప్రధానంగా ఈ శిబిరంలో అన్ని రకాల జబ్బులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ముఖ్యంగా అధిక రక్త పోటు, చెక్కర వ్యాధి, గుండె సంబంధిత జబ్బులు, థైరాయిడ్, సమస్యలు, మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు నిపుణులైన వైద్యుల చే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు శిబిరానికి వచ్చే రోగులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జెరాక్సు కాపీలను అదేవిధంగా ఫోన్ నెంబరు వెంట తీసుకుని రావాలని సూచించారు శిబిరం లో ఎవరికైనా శస్త్ర చికిత్సలు అవసరమైన యెడల కుప్పం పీఈఎస్ ఆసుపత్రి మరియు ఎన్టీఆర్ ట్రస్టు వారి సంయుక్త ఆద్యర్యం లొ శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని మండల పరిధిలోని వివిధ రకాల వ్యాధుల తో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు వైద్య శిబిరంలో మధ్యాహ్న భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమం లో మండల తెదేపా కార్యదర్శి నరసింహులు మాజీ జెడ్పీటీసీ మునస్వామి తెదేపా నాయకులు సీతాపతి, రామకృష్ణప్ప, మహమ్మద్ రఫీ , నియాజ్ (నియ్యూ) విజయ్ కుమార్ రెడ్డి, వెంకట రమణ, ఆదిల్ బాషా వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటినగరం డైట్ కళాశాల యందు శనివారం రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ప్రభాకర్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్త దానం ప్రాణదానంతో సమానమని ప్రతి రెండు నిమిషాలకు ఒకరికి రక్తం అవసర అవుతుందని చాత్రోపాధ్యాయులు తమ రక్త దానం చేయడమే కాకుండా రక్తదానం యొక్క ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత డైట్ కార్వేటి నగరంలో రక్తదాన శిబిరం నిర్వహించడం,చాలా సంతోషంగా ఉందని, ముందుకు వచ్చిన చాత ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు. 22 మంది రక్తదానం చేసినట్లు, రక్తదానం చేసిన వారందరికీ గవర్నర్ చే సంతకం చేయబడిన ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిబిరంలో డైట్ అధ్యాపకులు, భూత నేతల సిబ్బంది క్షేత్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాచంద్రబాబును కలిసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మండల పార్టీ నాయ కులు పట్టణంలో అందరికీ సుపరిచితుడు రాజంపేట పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్ నాయుడు తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ తో కలిసి శనివారం రోజున తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వ కంగా కలవడం జరిగింది తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపిశాసన మం డలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల రామచం ద్రారెడ్డి ఆదేశాలతో ప్రేమ్ కుమార్ నాయుడు కష్టపడి పని చేసినందుకు ఆయ నను నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది రాబోయే 2024 ఎన్నికల్లో కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామ చంద్రారెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా లక్ష్మీపతి

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక కోర్టు నందు పలమనేరు బార్ అసోసియేషన్ ఎన్నికలుఏకగ్రీవంగా జరిగింది. ఇందులో అధ్యక్షుడిగా లక్ష్మీపతి ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్ జనరల్ సెక్రెటరీగా బర్కత్ జాయింట్ సెక్రటరీగా సంజయ్ ట్రెజరర్‌గా గుణశేఖర్ జాయింట్ ట్రెజరర్ గా రాజారెడ్డి లైబ్రరీ సెక్రటరీగా జగదీష్ కుమార్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రంజిత్ షా రిప్రజెంటివ్ గా శ్రీనిజ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అంగనవాడి కేంద్రం తనిఖీ

పలమనేరు - విశాలాంధ్ర : గంగవరం మండల పరిధిలోని కల్లు పల్లె హెచ్ డబ్ల్యు అంగన వాడి కేంద్రంలో జిల్లా ఎస్ ఓ డాక్టర్ రమేష్ రెడ్డి మండల మెడకల్ ఆఫీసర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... గర్భవతులు బాలింతలు మంచి ఆహారం తీసుకోవాలని నర్సులు ఆశ వర్కర్స్ మీకు అందుబాటులో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా సామాజిక సేవ కార్యకర్త కే చిన్న ఎస్ ఓ రమేష్ రెడ్డి ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మం లో డాక్టర్ జ్యోతిశ్వర్, ఏఎన్ఎం నాగామణి,జ్యోతి, అంగనవాడి కార్యకర్త నిర్మల,ఆశా వర్కర్ పావలమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చాం సమస్యలూ పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ పరిష్కరించారని, ఇదేవిధంగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలనూ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శనివారం చిత్తూరు నగర పరిధిలోని 22వ వార్డు సచివాలయం పరిధిలో రాజీవ్ నగర్, మహాత్మా నగర్, దర్గా మిట్ట, తేనె బండ హరిజనవాడ, తేనె బండ ప్రాంతాల్లో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర కమిషనర్ జె అరుణ, స్థానిక కార్పొరేటర్ గంగ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులు, మహిళలతో మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి లబ్ధి కలిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను దగా చేసిన ప్రభుత్వం

- టిడిపి నేతల ఆరోపణ

విశాలాంధ్ర -చిత్తూరు: నిరుద్యోగ యువతను వైసిపి ప్రభుత్వం దగా చేసిందని చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నాని, మాజీ మేయర్ హేమలత లు ఆరోపించారు. శనివారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు దోచుకోండి పంచు కోండి అని తరహాలో జాబ్ క్యాలండర్ ఇచ్చారని దుయ్య పట్టారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సుమారు 22,000 మంది నిరుద్యోగులు ఆత్మహత్య కు పాల్పడినట్లు ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఇస్తున్న నిరుద్యోగ భృతిని సైతం ఇవ్వకుండా ఈ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్టు చెప్పారు. ఈ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఎవ్వరు ముందుకు రావడం లేదని ఉన్న పరిశ్రమల పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయి అన్నారు. నేడు డీఎస్సీ ప్రస్తావన లేదన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ లకు నిధులు కూడా కరువయ్యాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి విక్రయాలు ఊపొందుకున్నాయని తద్వారా యువత పెడదోవ పడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభాల గురిచేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం వారికి తీరని అన్యాయం చేసిందన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాల పైన అధికార పార్టీ దాడులకు పాల్పడడం దారుణమని, బిజెపి నేత సత్య కుమార్ పైన, అనంతపురం జిల్లా లో పల్లె రఘునాథ్ రెడ్డి పైన వైసీపీ నేతలు దాడులు చేయడాన్ని జిల్లా టిడిపి ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నేతలు కోదండ యాదవ్. మోహన్ రాజ్. సుబ్రి తదితరులు పాల్గొన్నారు

సచివాలయాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డిఓ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ సచివాలయాన్ని శనివారం చిత్తూరు డి ఎల్ డి ఓ రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలో అభివృద్ధి పను లను వేగవంతం చేయాలని వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాల న్నారు.అనంతరం అభివృద్ధి పనుల పై సమీక్షించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణమ్మ, కార్యదర్శి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

-ఎన్‌సీఆర్‌సీ రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్

విశాలాంధ్ర-కేవీబీపురం: విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరమని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్ అన్నారు. కేవీబీపురం మండలం అంజూరు, కాళంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం పరీక్షా సామాగ్రి పంపిణీచేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరైజరు వంటి వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ... విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమైందన్నారు. పదవ తరగతి మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచిగా పరీక్షలు రాయాలని ఆయన కోరుకున్నారు. మంచి ఉత్తీర్ణత సాధిస్తే పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ఇక పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో ఉండాలన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఆశయంతో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సంపాదించే విద్యార్థులకు ఎన్ సీఆర్ సీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, మహిళా విభాగం రాష్ట్ర డిప్యూటీ ఛైర్‌పర్సన్ బండారు సుచరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుని భూములు భూబకాసురులకు పట్టాలు ఎలా ఇచ్చారు?

- వ్యవసాయ కార్మిక సంఘం మించల శివకుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దళితుని భూములు భూబకాసురులకు పట్టాలు ఎలా ఇచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం మించల శివకు మార్ డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అక్కుర్తి రెవిన్యూ లో సర్వే నెంబర్ 71 /2 ఎ లో ప్రభుత్వ డికెటి భూమి సుమారు రెండు ఎకరాల 30 సెంట్లు ప్రభుత్వ భూమిని చినగలమెట్ట హరిజన వాడ కు చెందిన ఎల్లం పార్టీ రాధాకృష్ణయ్య గత 20 సంవత్సరాలుగా చెట్టు పుట్లలు కొట్టి 2500 ట్రాక్టర్ ట్రిప్పులు తోలి నాలుగు లక్షల యాభై వేల రూపాయలు అప్పు చేసి చదును చేసుకొని వర్షాధార పంటలు పెట్టుకొని మినుము పైరు సాగు చేసుకుంటున్నాడని, ఆ భూమికి సాగు భూమి పట్టాల ఇవ్వాలని ఎన్నో దఫాలుగా సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టాలు మంజూరు చేయలేదని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి మించల శివకుమార్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సెంటు భూమిలేని దళిత గిరిజనులు ఉండటానికి గుడిసె వేసుకోవడానికి, గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి సాగు భూమి పట్టాలను దళిత గిరిజనులకు భూమి కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పట్టాలు ఇమ్మని కోరితే భూ పంపిణీలో పట్టాలు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందినటువంటి అగ్ర వర్ణాల వారికి, భూ బకాసూరులు లకు దళితుడైన ఎల్లంపాటి రాధాకృష్ణయ్య 20 సంవత్సరాలుగా సాగు చేస్తున్నటువంటి భూమిని ఎలా పట్టాల మంజూరు చేశారని ప్రశ్నించారు. ఆ పట్టాలను వెంటనే రద్దుచేసి సాగులో ఉన్నటువంటి దళితుడైన రాధాకృష్ణకు సాగుభూమి పట్టాలు మంజూ చేయాలని సంబంధిత తాసిల్దారు జరీనా బేగంకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాధా కృష్ణయ్య, నరసయ్య, ప్రసాదు, పి.గుం`వయ్య, సాంబయ్య, ఎస్ మని, శివలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులపై వైసిపి శ్రేణుల దౌర్జన్యం అమానుషం

దాడిని ఖండించిన డాక్టర్ చంద్రప్ప.

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా నాయుడుపేట నందు జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు పలికి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన బిజెపి నాయకులు సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డి లపై వైసీపీ శ్రేణులు దాడి అమానుషమని వైసిపి శ్రేణుల దాడులను బిజేపి నాయకులు డాక్టర్ చంద్రప్ప ఖండించారు. ఈ మేరకు బిజేపి నాయకులపై వైసిపి శ్రేణుల దాడులను బిజేపి నాయకులు ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు బిజెపి నాయకులు కార్యకర్తలతో వైసిపి నిరంకుశ పాలన పై నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరి పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు బిజెపి నాయకుల పై చేస్తున్న దౌర్జన్యాలు హేయమైన చర్యగా అభివర్ణించారు. దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు మరలా వునరావృతం అయితే వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిత్ర శివన్నారాయణ, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాలకు బాలుకి ఆహ్వానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు తొట్టంబేడు మండలం పెన్నలపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంకు ఆహ్వానం పంపారు. ఈ బ్రహ్మోత్సవాలు 48గంటల పాటు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో తన మిమిక్రీ ప్రదర్శనతో వరల్డ్ రికార్డ్స్ లో తన పేరు నమోదు కానుందని ఈ సందర్భంగా బాలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన సంస్థ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పురావస్తుశాఖ చెన్నై వారి నుండీ

పేదల భూములను కాపాడాలి

- జిల్లా కలెక్టర్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతిజిల్లా సత్య వేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం పెద్ద పాండురు పంచాయతీలో ఉన్న సుబ్బానాయుడు కండ్రిగ లోని పేదల భూములను పురావస్తుశాఖ చెన్నై వారి నుండీ కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం లో సీపీఐ బృందం మరియు భూ బాధితులతో కలిసి కలెక్టర్ వెంకట రమణా రెడ్డి గారికీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ స్థానికులకు 60 సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టాల ను పురావస్తు శాఖవారు ఇవి మా భూములు అని మీరు ఇల్లు, స్థలాలు ,పొలాలు, ఖాళీ చేసి వెళ్లిపోవాలని స్థానికులను వేధిస్తుంటే స్థానికులకు పట్టాలి ఇచ్చినటువంటి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలబడకుండా పురావస్తు శాఖ వారికి మద్దతు తెలియజేయడం సోషనీయమని అన్నారు . ఆ భూములను పేదలు చెట్టు పుట్ట కొట్టి సాగులోకి తెచ్చుకొని సంవత్సరాలు తరబడి సాగు చేస్తున్నారని అదే గిరిజనుల 100 కుటుంబాలు ఇల్లు కట్టుకొని జీవిస్తున్నారని అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఆ భూములలో ఏర్పాటు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీ కూడా ఆ భూములలో ఏర్పాటుచేసి గృహాలు నిర్మించడం జరుగుతా ఉందని ఆ భూములను తమిళనాడు నుంచి వచ్చి మేము పురావస్తు శాఖ అధికారులమని భూములు ఖాళీ చేయాలని పేదలపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. కానీ స్థానిక అధికారులు పేదలకు అండగా నిలబడి వారు ఇచ్చినటువంటి పట్టాలను వారి రికార్డు పరంగా పేదలకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికులు కష్టపడి సాగు చేసుకున్న భూములను స్థానికులకు ఇవ్వాలని నిరుపేదలైనటువంటి గిరిజన ఇల్లు వారికి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సంవత్సరాలు పొడవున ఇల్లు కట్టుకొని భూములను సాగు చేసుకుంటూ అనిపిస్తున్నటువంటి పేద వారిని ఖాళీ చేయమంటే వాళ్ళు ఎక్కడికి వెళ్లాలని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్ వెంకట రమణా రెడ్డి స్పందిస్తూ సూళ్లూరుపేట ఆర్ డి ఓ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అక్కడి పేదలు ఎవరూ భయం దాల్సిన అవసరం లేదన్నారు . ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య , ఎ. చిన్ని రాజ్ , కె. రాధాకృష్ణ , గ్రామస్తులు, మునస్వామి, ధనుంజయులు, సుబ్రహ్మణ్యం, వసంతమ్మ, తదితరులు పాల్గొన్నారు .

150 మంది విద్యార్థులకు ఉచితంగా రూ.20 వేల సామగ్రీలు పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి పరీక్షలకు రాయపోయే విద్యార్థులు 150 మందికి కీలగరం గ్రామం మాజీ సర్పంచ్ టి. కుప్పస్వామీ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల పదోవతరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఫ్యాడు జామెట్రీ బాక్స్ పెన్, పెన్సిల్, రబ్బర్, స్కేల్ మొ సామగ్రీలను విద్యార్థులకు ఉచిత పంపిని చేసారు. అందరు ఉత్తీర్ణులు కావాలని దేవుడు వెంకటేశ్వర స్వామి ఆశీర్వదించారు పదవ తరగతి ఫస్ట్ క్లాస్ మార్కులు తెచ్చుకునే విద్యార్థికి 20 వేలు పారితోసికంగా ఇస్తానని కీలగరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ టి. కుప్పస్వామి ప్రకటించారు ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు పి.ఆనందబాబు స్థానిక పెద్దలు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎన్.భాస్కరన్ జి.ఎం రవి, సి.లోకనాదం పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే రాహుల్ చేసిన నేరమా

విశాలాంధ్ర - పాకాల : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన నేరమా అని పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణ కేంద్రాన్ని ప్రశ్నించారు. శనివారం స్థానిక పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు . అదానికి దేశ సంపదను దోచిపెడుతుంటే రాహుల్ గాంధీ గట్టిగా ప్రశ్నించడాన్ని మోడీ, అమిత్ షా లు సహించలేక కుట్రపన్ని రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయించారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ వ్యక్తులకు అమ్మడం , గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడం వంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని బిజెపి దేశంలో కనుమరుగు కావడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి పాదాల మండపం వద్ద వైసీపీ నాయకుల మొక్కు

విశాలాంధ్ర -తిరుపతి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేరు ఖరారు కావడంతో తిరుపతి రూరల్ మండలం గాంధీపురం వైసిపి నాయకులు మన్నూరు శివ ఆధ్వర్యంలో శనివారం అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందేలా అనుగ్రహించాలని శ్రీవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా మన్నూరు శివ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహిత్ రెడ్డి పేరు ఖరారు కావడంతో శ్రీవారి పాదాల మండపం వద్ద 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించామని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రుణం తీర్చుకునేలా రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందేలా తామంతా కృషి చేస్తామని అన్నారు.మోహిత్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందితే,తాము కాలినడకన తిరుమలకు వస్తామని శ్రీవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గాంధీపురం ఎంపీటీసీ జయకర్, ఉప సర్పంచ్ లక్ష్మీ శివ, శ్రీనివాసులు,రాము, ఉపేంద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జేఎన్‌టీయూ సాఫ్ట్‌బాల్ జట్టు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 5న పంజాబ్ లో జరగనున్న జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల కోసం అనంతపురం జట్టు శిక్షణా తరగతులు స్థానిక ఆదిశంకరా కళాశాలలో వారం రోజుల పాటు కొనసాగి శనివారంతో ముగిశాయి. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమములో కళాశాల డీన్ ఎమ్. రాజయ్య, ప్రిన్సిపల్స్ టీ. వేణుమాధవ్, ధనంజయ, ఏవో జే. రామయ్య, వ్యాయామ అధ్యాపకులు జీ. రవిచంద్ర, ఐ.ప్రసాద్, జీ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో వైసీపీ తీవ్ర విఫలం

విశాలాంధ్ర - గూడూరు : గత టిడిపి ప్రభుత్వంలో ఐదు లక్షల పైచిలుకు ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇవ్వడం జరిగిందని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పి వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత టిడిపి ప్రభుత్వంలో ఐదు లక్షల పైచిలక ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు వైసీపీ నాయకుల కమిషన్లకు భయపడి అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని ఆ పరిశ్రమలన్నీ మన రాష్ట్రంలో ఉంటే 30 లక్షలకు మంది పైగా ఉద్యోగాలు వచ్చి ఉండేవని తెలిపారు. నిరుద్యోగులు రాష్ట్ర పరిస్థితిని చూసి రాబోయే ఎన్నికలలో టీడీపీని ఆదరిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పాలనలో 517 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో 1200 రోజులుగా ధర్నా చేస్తున్న రైతులను పరామర్శించేందుకు వెళ్లిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ యాదవ్‌పై రాళ్లు రువ్వడం దారుణమని, వెంటనే వైసీపీ కార్యకర్తలకు అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిమ్నాస్టిక్స్ పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో పోటీలు నిర్వహించారు.తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాల జిమ్నాస్టిక్స్ పోటీలు ఈనెల అనగా ఏప్రిల్ 2వ తేదీ 4 ఉదయం 9 గంటలకు ప్రారంభించబడును. తిరుపతి పట్టణ యూత్ హాస్టల్ వేదికగా ఆర్టిస్టిక్, రిథమిక్, ఏరోబిక్ పోటీలు జరుగును చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాలలోని ఏ క్రీడాకారులైన దీనిలో పాల్గొనవచ్చు. ఈ పోటీలలో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన క్రీడాకారులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు మరియు బహుమతి ప్రధానం చేయబడును ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు తదుపరి రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీలలో పాల్గొనుటకు అర్హులు అని అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్, కార్యదర్శి శివప్రసాద్ తెలిపారు.మరిని వివరాలకు ఫోన్ నెంబర్ 9505873777 ను సంప్రదించాలని కోరారు.

సచివాలయాల వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయండి : తులసి రాజన్



విశాలాంధ్ర - రేణిగుంట : పేదలకు 35 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ పక్కా గృహాలు నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా అధ్యక్షుడు జే. తులసి రాజన్ ఓ ప్రకటనలో విమర్శించారు. ఏప్రిల్ 3, 4 తేదీలలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామ సచివాలయ ఎదుట జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారు లతో ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా తులసిరాజన్ మాట్లాడుతూ రేణిగుంట పట్టణంలో పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ల స్థలాలు చూపించాలని , టీడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి అయినప్పటికీ మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని , దీనివల్ల అనేకమంది లబ్ధిదారులు అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు సొంత ఇంటి కల నెరవేరడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 3,4 తేదీలలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల ఎదుట ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న కాలనీలో పక్కా గృహాలు నిర్మించు కోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని , ఇనుము, ఇసుక, సిమెంట్, ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

తిరుమల నడకమార్గాల్లో దివ్యదర్శనం టోకెన్లు జారీ పునః ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల నడకమార్గాల్లో దివ్యదర్శనం టోకెన్ల జారీని టీటీడీ శనివారం ఉదయం నుండి పునః ప్రారంభించింది.కోవిడ్ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా టీటీడీ దివ్యదర్శనం టోకెన్ల జారీని నిలిపివేసింది. అయితే భక్తుల కోరిక మేరకు అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం వద్ద 10 వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో 1250వ మెట్టు వద్ద 5 వేల దివ్యదర్శనం టోకెన్లను ఏప్రిల్ 1వ తేదీ నుండి కేటాయిస్తున్నారు. భక్తులు నేరుగా తమ ఆధార్ కార్డుతో హాజరైతేనే టోకెన్లు జారీ చేస్తారు. టీటీడీ కొద్దిరోజులపాటు ప్రయోగాత్మకంగా దివ్యదర్శనం టోకెన్ల జారీని పరిశీలించనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టోకెన్లు పొందాలని కోరడమైనది.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుంది

- శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు

విశాలాంధ్ర-చిల్లకూరు: ప్రియాంక మినరల్స్ యజమాని సుభద్రరెడ్డి సన్నకారు మహిళారైతుల పట్ల దురుసుగా, అసభ్యకరంగా శుక్రవారం ప్రవర్తించి , తిరిగి బల్లవోలు రైతుల పై చిల్లకూరు పోలీసు స్టేషన్ లో అక్రమ కేసు నమోదు చేయించడం పై సమాచారం అందుకున్న యంయల్ఏ వెలగపల్లి శనివారం బల్లవోలుకు రావడం జరిగింది. వైఎస్సార్సిపి నాయకులు, బల్లవోలు చంద్రారెడ్డి మాట్లా డుతూ, ప్రియాంక మినరల్స్ యజమాని తమను గ్రామ ప్రజలు మైనింగ్ కు అడ్డుకుంటున్నారని న్యాయస్థానానికి ఫిర్యాదు చేసి, కోర్టు ద్వారా రక్షణ కల్పించాలని కోరడంతో, న్యాయమూర్తి పోలీసు వారిని సహకరించాలని సూచిస్తూ ఆదేశాలు జారీచేశారని తెలిపారు. సర్వే నంబరు 496లో 7మంది రైతులకు డికేటి పట్టాలు ప్రభుత్వం ద్వారా పొంది ఉన్నారని , 10మంది ఎస్సీ రైతులతోపాటు , బిసి , ఎస్టీ, మహిళరైతులు, రైతులు చాలా సంవత్సరాలు గా వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు అని , ఇందులో మద్దూరు సొనకాలువ ఉందని, దీని క్రింద షుమారు 350 ఎకరాల ఆయకట్టు క్రింద వరి సాగు చేయడం జరుగుతుందని చెప్పారు. మహిళలు సుభద్రరెడ్డి దౌర్జన్యం, తమ పట్ల అస భ్యంగా ప్రవర్తించిన తీరు యంయల్ఏ కు వివరించారు. యంయల్ఏ మాట్లాడుతూ తాను, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పారు. తక్షణమే మైనింగ్ ఆపమని ఆదేశించారు. పోలీసులు సంయమనంతో ఉండాలి అని సూచించారు. బుధవారం ఆర్డీవో, తహశీల్దార్ తదితరులతో వచ్చి భూములను పరిశీలించి, సర్వే చేయించి, మైనింగ్ అదికారులను రప్పించి, హద్దులు ఏర్పాటు చేసిన తరువాత మైనింగ్ కార్యకలాపాలు జరుగుతాయని ప్రకటించారు. దళితులకు, మహిళలకు , పేదలకు అండగా ఉంటామని తెలిపారు. సంయమనం పాటించాలని ఇరువర్గాల వారికి సూచించారు.

బల్లవోలు గ్రామంలో దిశ రాష్ట్ర చైర్ పర్సన్

విశాలాంధ్ర-చిల్లకూరు: మహిళా రైతుల పట్ల దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన ప్రియాంక మినరల్స్ యజమాని సుభద్రరెడ్డి విషయం పై నిజానిజాలను వెలికితీసేందుకు , దిశా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ నిడిగంటి అరుణ శనివారం బల్లవోలు కు వచ్చి మహిళా రైతుల ను విచారించారు. రాష్ట్ర ఎస్సీ కమీషనర్ ద్రుష్టి కి ఈ సంఘటన ను తీసుకుని వెళ్ళడం జరుగుతుంది అని తగు చర్యలు తీసు కుంటామని తెలిపారు. దళితులకు, మహిళలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మారంరెడ్డి అమరనాదరెడ్డి , దువ్వూరు చంద్రారెడ్డి, చెంచు కిరణ్ రెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కామిరెడ్డి రాజారెడ్డికి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి 64వ జన్మదిన వేడుకలను కె.ఆర్.ఆర్. యువసేన సభ్యులు ఆధ్వర్యంలో శనివారం ఆయన నివాసంవద్ద అట్టహాసంగా నిర్వహించారు. ఈవేడుకలలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డికి పలువురు ప్రముఖులు,వైసీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఈ జన్మదినం వేడుకల్లో పాల్గొని రైతుబిడ్డ రాజన్నకు నాగలిని బహుకరించారు. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, టీఎంఆర్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ తంబిరెడ్డి మోహన్ రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ సి డి ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నాయుడుపేట మండలం జేసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట అర్బన్ జేసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి, అన్నమేడు చంద్రా రెడ్డి,పాదర్తి హరినాథ్ రెడ్డి,పేర్నాటి రాహుల్,షేక్ రహమతుల్లా,పలువురు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, తొడకాటి విజయ్,నారాయణరెడ్డి అశోక్,గంధవల్లి అరుణమ్మ, సాదు శాంతమ్మ,చిందేటి విజయమ్మ, షబ్బీర్, ధారా రవి అధికారులు, నాయకులు రాజారెడ్డికి శాలువాలు కప్పి,పూలమాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు త్రాగునీటి బాటిల్స్‌ను అందజేసిన చాగనం లలితమ్మ భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్,.

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు త్రాగునీటి బాటిల్స్ ను అందజేశారు. వేసవికాలంలో ఎక్కువగా తాగునీటి అవసరమవుతుందని పిల్లలందరూ ఈ బాటిల్స్‌లో త్రాగునీరు పోసుకొని జాగ్రత్తగా పెట్టుకొని అవసరమైనప్పుడు రెండు గంటలకు ఒకసారి త్రాగునీరు తాగాలని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలియజేశారు. ప్రధాన ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు అందరూ వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని వారందరూ కోరడం జరిగింది. పెళ్లకూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల అంగన్వాడి స్కూలు ప్రతి గవర్నమెంటు స్కూలుకు త్రాగు నీటి బాటిల్స్ ను అందజేయడం జరిగింది. చాగనం లలితమ్మ భాస్కరరావు మెమరీ ట్రస్ట్ గౌరీశంకర్ ఉపాధ్యాయులు అందరూ అభినందనలు తెలియజేశారు.

బాలికపై డ్రైవర్ లైంగిక వేధింపులు - దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఏడవ తరగతి చదువుతున్న బాలికపై ఆర్టీసీ డ్రైవర్ లైంగిక వేధింపులకు గురిచేసారని గ్రామస్తులు డ్రైవర్ కు దేహశుద్ధి చేసిన సంఘటన శనివారం మండలంలోచోటు చేసుకుంది. ఎస్ఐ మంజునాథరెడ్డి సమాచారం మేరకు వివరాలు మండలంలోని అరిగిల కండ్రిగ గ్రామానికి చెందిన విద్యార్థిని మడలంలోని చల్లమాంబ పురం గ్రామంలో ఉన్న తమిళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నది. విద్యార్థుల సౌకర్యార్థ కోసం శ్రీకాళహస్తి డిపో ఆర్టీసీ బస్సును బుచ్చినాయుడు కండ్రిక వరకు స్కూల్ బస్సును ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా వేశారు, ప్రయాణంలో భాగంగా ఆర్టిసి డ్రైవర్ శ్రీనివాసులు బాలికకు మాయ మాటలు చెప్పి మచ్చిక చేసుకుని లైంగిక వేధించేవాడని తల్లిదండ్రులకు అనుమానం వచ్చి బాలిక మొబైల్ పరిశీలించగా డ్రైవర్ శ్రీనివాసులు మధ్య అసభ్యకరమైన ఫోటోలు తల్లిదండ్రులు గుర్తించారు అన్నారు జరిగిన సంఘటనపై పాఠశాల వద్దకు వెళ్ళి శ్రీ కాళహస్తి నుంచి బస్సు వస్తుండగా బస్సును ఆపి డ్రైవర్ శ్రీనివాసులను విచారించగా డ్రైవర్ బుకాయించగా , తల్లిదండ్రులు గ్రామస్తులు డ్రైవర్ శుద్ధి చేశారు, పోలీసులకు సమాచారం అందించగా పోలీసు సంఘటన స్థలానికి వెళ్లి డ్రైవర్ని పోక్సో చట్టం క్రింద అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

గ్రంథాయలం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ ఛైర్ పర్సన్ నైనార్ మధుబాల శనివారం తొట్టంబేడు గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తొట్టంబేడు గ్రంథాలయ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరు రమేష్ ను ఆదేశించారు. ఈమె వెంట తొట్టంబేడు గ్రంథాలయ అధికారి ఏ.హరికృష్ణ, డిప్యూటీ గ్రంథాలయ అధికారి గజేంద్ర బాబు తదిత రులు ఉన్నారు. కాగా వరదయ్యపాలెంలోని గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని మధుబాల ఆదేశించారు.